# ఆసరా



వారణాసి నాగలక్ష్మి కథలు



# ఆసరా

కథల సంపుటి

## వారణాసి నాగలక్ష్మి


**వారణాసి పబ్లికేషన్స్**

303, ఇడైకోడ్ టవర్స్,

శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ – 73

# Aasara

(Short Stories)

By **Varanasi Nagalakshmi**

© **Varanasi Nagalakshmi**

*First Edition* : 2010

*Cover design & Inner art work by*:
**Varanasi Nagalakshni**

*For Copies* :
**AVK Foundation**
**Navodaya Book House**
**Vishalandhra Book House**
**&**
**Varanasi Publications,**
303, Edaikode Towers,
Srinagar Colony,
Hyderabad - 500 073

*Book Production* :
**T. Muralidhar Gowd**
Cell : 9393 176 552

*Typesetting* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Varanasi Publications**
303, Edaikode Towers,
Srinagar Colony,
Hyderabad - A.P. 500 073
Ph: 9490 751 575
email: varanasi.nagalakshmi@gmail.com

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2764 8261, 2765 3348

*Price* : Rs. **120/-  $ 5**

# అంకితం



చేతులెందరికున్నా కొందరే
ఆసరా కాగలరు.
ఆ కొందరిలో చేరే
సుందర హృదయాలకు

వారణాసి నాగలక్ష్మి

# ఎప్పుడూ వీచే కమ్మతెమ్మెర - కథాన్యాయం!

శ్రీమతి నాగలక్ష్మిగారు లబ్ధప్రతిష్ఠురాలైన కవయిత్రి, రచయిత్రి, చిత్రకారిణి. మంచికథలూ, పాటలూ, గేయాలూ రాసి ప్రముఖుల ప్రశంసల్నీ, సన్మాన సత్కారాల్నీ పొందారు. మూడుసార్లు యూనివర్శిటీ ఫస్ట్‌రాంక్ సాధించిన ఉత్తమ విద్యార్థిని. కథారచయిత్రిగా చాలా కథలకి బహుమతులు పొందిన విదుషీమణి.

ఈ సంపుటి నాగలక్ష్మిగారి రెండవ కథా సంపుటి.

తన కథల ద్వారా నాగలక్ష్మిగారు ఏం చెప్తున్నారు అని విచారించినప్పుడు నాకు గురునానక్ సూక్తి గుర్తుకొచ్చింది.

*‘కూప్ నీరు బినా, ధేను క్షీర్ బినా,*
*ధరతీ మేఘ్ బినా, జైసే తరువరు ఫలబిన హీనా*
*తైసే ప్రాణి ప్రేమ్ అనురాగ్ బినా!’*

అంటాడాయన. అవును నీరులేని బావిలా, పాలివ్వని గోవులా, వర్షమెరుగని భూమిలా, ఫలాలివ్వని చెట్టులా, ప్రేమానురాగాలు లేని మనిషి జీవితం కూడా వృధామాత్రమే. అది నిస్సారమైనది అవుతుంది.

నాగలక్ష్మిగారి కథాంతర్దర్శనం చేస్తే, పూసల్లోని దారంలా ఈ సందేశం అందుతుంది, కనిపిస్తుంది. పచ్చదనం, పర్యావరణం, భావస్పందనలు, మానవీయ భావనలు, మంచితనం పట్ల మనిషితనం పట్ల ఆరాధనాభావం – ఇవన్నీ ఉన్న బుద్ధిజీవిగా – ఆమె వ్యక్తిత్వం ఆమె రచనల్లో ద్యోతకమవుతోంది.

‘కథలు సందేశాత్మకంగా ఉంటే మంచిదే. సందేశం లేకపోయినా సామాజిక బాధ్యతని విస్మరించేలా ఉంటే మాత్రం అవి ఎంత వాస్తవికంగా ఉన్నా మంచి కథలు కాలేవని నా అభిప్రాయం’ అని తమ నిబద్ధతని చెప్పుకున్నారు నాగలక్ష్మిగారు. నిజానికి, సామాజిక ‘బాధ్యతాయుత’మైన రచన వాస్తవంగానూ ఉంటుంది, సందేశాత్మకంగానూ ఉంటుంది కదా! రచయిత్రిగా తన నిబద్ధతకి అనుగుణమైన కథల్నే రాశారు నాగలక్ష్మిగారు.



సంపుటిలోని కొన్ని కథల్ని మాత్రం పరామర్శిస్తాను.

‘అమృతాన్ని సాధించు’ కథకి ఉగాది కథల పోటీలో ప్రథమ బహుమతి లభించింది. ఒక అగ్రవర్ణ యువతిని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు ఒక అథోజగత్ సహోదరుడు. ఏ కుల వ్యవస్థవల్ల అతను తిరస్కారానికి గురయ్యాడో ఆ కులాన్నే పట్టుకు వేళ్లాడుతూ, ఆ యువతి జీవితాన్నీ, తన జీవితాన్నీ దుఃఖభాజనం చేశాడు. ఇదీ ప్రధాన ఇతివృత్తం. ఈ ఇతివృత్తానికి బలం చేకూరుస్తాయనుకున్న ఇతర ఉపాఖ్యాన స్పర్శతో– కథాపరిధిని గీసుకున్నారు రచయిత్రి. ఈ కారణాన కథలో కొంత కన్‌ఫ్యూషన్‌ని చూశారు కొందరు చదువరులు. నెట్‌లో చర్చ జరిగింది. కథకు తన దృక్పథాన్ని ప్రోది చేయటానికి చేసిన ప్రయత్నంలో భాగంగా రచయిత్రి ఈ ‘అదనపు తునకల్ని’ కూడా కథలో సమ్మేళనం చేశారు. అయితే, ఈ కథౌన్నత్యం – దాంపత్య జీవన సాఫల్యానికి సామరస్యం వినా గత్యంతరం లేదనే ధ్వనిని సూచించటంలో వుంది. కనుక, దీన్ని మనం వాంఛితార్థంగా స్వీకరించాలి. అందుకని నేనీ కథని లక్ష్యశుద్ధికల కథగా భావిస్తున్నాను.

Female infanticide ప్రధానాంశంగా కలిగిన కథ ‘రేపటి ప్రశ్న’. ‘70మంది పురుషులకు 9 మంది ఆడవారు’ అనే వార్త వాస్తవంగా దేశం ముందుకు రావటానికి ముందే నాగలక్ష్మిగారీ కథని రాశారు. ‘సమాజమే రోగగ్రస్తమైతే ట్రీట్‌మెంట్ ఎవరివ్వగలరు?’ అనే ప్రశ్నతో ముగుస్తుంది కథ! ఆలోచనీయమైన శేషప్రశ్న. ఈ కథాంశానికి మరో అనుబంధ పార్శ్వంగా ‘చిన్నబోదా చిన్ని ప్రాణం’ అన్న కథ వచ్చింది.

‘ఆసరా’ కథ. ఇంటర్నెట్ నిర్వాహకులు అమాయక యువతీ యువకుల్ని ఎలా ట్రాప్ చేసి, బ్లాక్‌మెయిల్ చేసి, వారి మానప్రాణాలతో చెలగాటమాడుతున్నారో చిత్రించారీ కథలో. అలాంటి దారుణాలకు ఆత్మహత్యలే శరణ్యంగా భావించేవారికి ‘ఆసరా’ ఆవశ్యకతని సందేశాత్మకంగా కథాగతం చేశారు రచయిత్రి.

ఇక ఈ సంపుటి మొత్తంలో ఒక అతిగొప్ప కథ వుంది. అది ‘సంధ్యారాగం’. హాస్టల్‌లో వుండి చదువుకుంటున్న కాలేజ్ స్టూడెంట్ సావేరి. ఒక దుర్మార్గుడి దౌష్ట్యానికి బలి అయింది. ఆత్మహత్యకి పాల్పడింది. ఆ ప్రయత్నంనుంచీ ఆ యువతిని కాపాడి ఆమెలో అనన్య సామాన్యమైన రీతిలో – తనదైన వాక్ చాతుర్యంతో, నిఖార్సయిన ‘కన్‌సర్న్’తో స్నేహితురాలిలో ఆత్మస్థైర్యాన్నీ, ఆశాశ్వాసనీ ఊదుతుంది – సుమేధ. సావేరి రూంమేట్ ఈమె. ఈ సుమేధ పాత్ర పోషణ కథకులకు ఒక ‘పెద్దబాలశిక్ష’ అంటాన్నేను! అలాగే, రచయిత్రి గడుసుదనం, కథనచాతుర్యం, సావేరికి జరిగిన అసలు దౌష్ట్యం ఏమిటో చెప్పకపోవటంలో వుంది! గొప్ప కథాశిల్ప పరిణతి. అలాగే, సావేరిని సమీర్‌కి దగ్గర చేయటం కథావసరంగా రాణించింది (ఆ దౌష్ట్యానికి పాల్పడింది ఈ సమీర్ కాదు. జాగ్రత్త!). ఈ కథలో మరో ఆకర్షణ సాధారణ పాఠకుడికి అంతగా తెలియని

‘హాట్ ఎయిర్ బెలూనింగ్’ ప్రయాణం చూపటం! అమెరికాలోని ఇతర సాహస క్రీడల్ని ఉటంకించటం కూడా సందర్భోచితంగా ఇమిడిపోయింది.

ఈ కథకి దాదాపు సాటిగా, దీటుగా నిలిచే మరో గొప్పకథ – ‘గోడమీది బొమ్మ’. పసిపాపలూ, చిన్నపిల్లలూ పాత్రలుగా తయారయ్యే సినిమాలకు ఆ పిల్లల్ని అందజేసే తల్లిదండ్రుల స్వభావాల్లోని, మానసిక స్థితిలోని – బొమ్మా బొరుసుల్ని అద్భుతంగా ఆవిష్కరించిన కథ ఇది. ఒక తల్లి ఆవేదన, ఒక తండ్రి ఆలోచన – ఈ రెంటి నడుమ జనించే సంఘర్షణకి రూపకల్పన చేశారు రచయిత్రి. తల్లి పేగు క్షోభని ఆర్ద్రంగా, సంభావ్యతతో అక్షరీకరించారు. సంఘటనాత్మక శిల్పంతో భాసించిన మంచి కథ ఇది. తండ్రి insensitivityకి మూలాన్ని (డబ్బు) విశ్లేషించి, ధ్వన్యాత్మకంగా వ్యాఖ్యానించారు రచయిత్రి.

మానవ సంబంధాల్లోని వైరుధ్యాల్నీ, తరాల అంతరాల్నీ చిత్రికపడుతూ రాసిన ‘మేఘన’, ‘ఒక ప్రేమలేఖ’ వంటి మంచి కథలూ వున్నాయి. ‘సెంటిమెంట్’ అధిక్షేపకథ అయితే, ‘శ్యామాగోపాళం’ బాపూరమణల టైపు సరదా సరదా కథ!

కథలన్నిటా వైవిధ్యంతోపాటు, సామాజిక బాధ్యతా స్పృహా ద్యోతకమవుతున్నాయి (అన్నిటి గురించీ చెప్పటం భావ్యం కాదు).

నాగలక్ష్మిగారి కథలకి ఒక అంతర్గతబలం వుంది. అది అపూర్వమైనది, అపురూపమైనది. నాకెంతో  ఎంతో మక్కువైనది. అదేమంటే, ఆమె ఎన్నుకున్న కథాంశాలన్నీ most upto date social issues. అలాగే అన్నీ current burning topics! ఇతరులు ఇంతకు ముందు ఇంత గాఢంగా స్పృశించనివి. ఇదీ విశేషం! నాగలక్ష్మిగారికి ప్రత్యేక అభినందనలు!

ఈ విశేషానికీ, ప్రత్యేకతకీ మెరుపునిస్తున్నది – రచయిత్రి సాధించుకున్న అభివ్యక్తి, సారళ్యత. కథ ద్వారా తాను చెప్పదలచుకున్న అంశం మీదే ఆమె శ్రద్ధ. సరళంగా కథ చెప్పటమన్న సంవిధాన ఫణితిని కైవశం చేసుకున్నారామె. అందువలన నాగలక్ష్మిగారి కథలు చక్కటి చదివించే గుణంతో భాసిస్తున్నాయి.

తాను రాసిన వాటిలో ఎక్కువ కథలకి బహుమతుల్ని పొందటం కన్నా రచయితకి ఆనందం ఏముంటుంది? ఈ ఆనందాన్ని నాగలక్ష్మిగారు ఇంకా ఇంకా పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఆమె కథా రచనా కృషి మరింత వేగవంతమై, చైతన్యవంతంగా పురోగమించాలని కోరుకుంటున్నాను!

పూర్వ పరిచయం లేకున్నా నన్నీ నాలుగు మాటలు చెప్పమని కోరిన నాగలక్ష్మి గారి సౌజన్యానికి నమోనమః!

హైదరాబాద్ **విహారి**
06-05-2010



# ఆప్తవాక్యం

**వా**రణాసి నాగలక్ష్మితో నాకు పరిచయమై నాలుగేళ్లయింది. అప్పట్లో కథా రచయిత్రిగా పరిచయమైన నాగలక్ష్మి మొదటి పుస్తకం ‘ఆలంబన’ నన్ను బాగా ఆకట్టుకుంది. ‘భూమిక’ సంస్థ చేపట్టిన హిందీ అనువాదాల కోసం ఆ పుస్తకం మొత్తం చదివాను.

ఆ తరువాత ఆమె కవితలూ, పాటలూ, గేయాలూ రాస్తుందనీ, ఇంకా చిత్రాలు కూడా వేస్తుందనీ తెలిసింది. ఇంత చిన్న వయసులో అంత బహుముఖమైన ప్రజ్ఞని సాధించటం చూసి చాలా సంతోషం వేసింది. ఇవన్నీ ఆమెలోని కళాకారిణిని నాకు పరిచయం చేశాయి. అటు చదువులో కూడా అద్భుతమైన విజయాలు సాధించిందని తెలిసి అబ్బురపడ్డాను. ఎవరైనా తల్చుకోవాలేగాని, దేన్నైనా సాధించేందుకు ఎంతటి ప్రయత్నమైనా చెయ్యగలరు అనటానికి నాగలక్ష్మి ఒక ఉదాహరణ. ఇంత ప్రతిభ ఉండి కూడా నాగలక్ష్మిలోని గాంభీర్యం, అదే సమయంలో సరళంగా అందరితో కలిసిపోయే స్వభావం మా ఇద్దరిమధ్యా ఆత్మీయమైన స్నేహానికి దారి తీసింది.

నాగలక్ష్మి కథలన్ని పత్రికల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ ఎంతోమంది చదివే ఉంటారు. ఇతర ప్రక్రియల్లో కలం సారించినప్పటికీ, ఆమెకి బాగా గుర్తింపు తెచ్చినవి కథలేనని నా అభిప్రాయం. కథల్లో నేపథ్యం తెలుగువారి జీవితాలే, కానీ ఎప్పటికప్పుడు ప్రపంచంలో ఏం జరుగుతోందో తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఉన్న రచయిత్రి కావటంవల్ల, ఆమె కథల కాన్వాసు పెద్దదిగా కనిపిస్తుంది. సైన్స్ విద్యార్థిని కాబట్టి దానికి సంబంధించిన ప్రస్తావన కూడా, కథావస్తువునిబట్టి కనిపిస్తుంది – చిన్న బోదా చిన్ని ప్రాణం, ఇది కలకాదు, ప్రగతి ఫలాలు – ఈ కోవకి చెందిన కథలే.

కవయిత్రీ, పాటల రచయిత్రీ నాగలక్ష్మి వచనంలో కూడా ఆ లక్షణాలు సందర్భానుగుణంగా కనిపిస్తూ ఉంటాయి. నాగలక్ష్మి రచనా శైలిలోని విశిష్టత చెప్పాలంటే, కథ చెప్పే విధానం స్పష్టంగా, సామాన్య పాఠకుడికి కూడా సులభంగా అర్థమయ్యేలా చెప్పగలదు. పాఠకుడు కథ చదవటం మొదలు పెట్టాడంటే మధ్యలో ఆపే ప్రసక్తే లేదు. అందువల్లేనేమో నాగలక్ష్మి కథలకి ఎక్కువగా పోటీల్లో బహుమతులు లభిస్తూ ఉంటాయి. కథావస్తువులో వైవిధ్యం, కథ చెప్పటంలో నైపుణ్యం, మంచి భాషా శైలీ నాగలక్ష్మి కథల్లోని ప్రత్యేకత.

నాగలక్ష్మి నన్ను తన కథల పుస్తకానికి ముందుమాట రాయమన్నప్పుడు నేను ఆశ్చర్యపోయాను. నేను కథా రచయిత్రినీ, విమర్శకురాలినీ కాను, కేవలం అనువాదకురాలిని. కానీ ఎంతో ఆప్యాయంగా, మా స్నేహాన్ని కారణంగా అనుకుని ఈ నాలుగు మాటలూ, నాకు తోచినవి రాశాను. స్నేహితుల కోరికని ఎవరైనా తోసిపుచ్చగలరా మరి?

*ఆర్. శాంత సుందరి*



# కథాపయనంలో కొత్త పుంతలు...

**స**మస్యలని సమస్యలుగా కాక నిత్యజీవితంలో ఎదురయ్యే సంఘటనలుగా మలచి పాఠకులకి చూపిస్తే వాటిల్లో తమని తాము చూసుకోగలుగుతారు. ఇంక తర్వాత రచయిత ఏమి చెప్పినా పాఠకుడికి ఆత్మీయంగానే అనిపిస్తుంది. అలాంటి పాఠకుడు చివరంటా కథారచయితతో కలిసి ప్రయాణిస్తాడు. ఆ ప్రయాణపు చివరి మజిలీ (కథ ముగింపు) కూడా ఊరేగింపులూ, ఉద్యమాలూ, నినాదాలూ కాకుండా సున్నితంగా హృదయాన్ని తట్టి వదిలే దృశ్యమైతే రచయిత పాఠకుడికి చిరకాల మిత్రుడిగా మిగిలిపోతాడు. ఈ టెక్నిక్‌ని అద్భుతంగా ఒడిసిపట్టుకుని తీవ్రమైన సమస్యలని సైతం సున్నితమైన కథా వస్తువులుగా మలచగల రచయిత్రి శ్రీమతి వారణాసి నాగలక్ష్మిగారు.

నాగలక్ష్మిగారు లలిత గీత రచయిత్రిగా ఏడెనిమిదేళ్ళ కిందట ఫోన్ ద్వారా పరిచయమయ్యారు. ఆమెకి ప్రతి పోటీలోను బహుమతులు గెలుచుకోవడం అలవాటని మాకప్పుడు తెలీదు! (ఈ సంపుటిలోని కథలలో బహుమతుల వివరాలని చూశాక మీరూ అంగీకరిస్తారీ యథార్థాన్ని!) నిజానికి మా పరిచయం కూడా ఆమెకి బహుమతి తెచ్చిపెట్టిన సందర్భమే. లలిత గీత రచనా పోటీల్లో బహుమతి వచ్చిందని తెలియ చేయడానికి ఫోన్ చేసి మాట్లాడాం... ఆ తరువాత మేము నిర్వహించిన కథా రచనా పోటీల్లో కూడా వరుసగా బహుమతులు అందుకున్నారు. మా పోటీలకి న్యాయనిర్ణేతలు మారినా విజేతల జాబితాలో మాత్రం నాగలక్ష్మిగారి పేరు ఉండాల్సిందే...! అది వారి రచనలకున్న విలువ, నాణ్యత, గుర్తింపు. తద్వారా నాగలక్ష్మిగారి మిగతా రచనలూ, ప్రచురితమైన పుస్తకాలూ చదివే అవకాశం లభించింది.

ఆమె లలిత గీతాల్లో, చిత్రలేఖనాల్లో కనిపించే లాలిత్యమే కథా రచనలో కూడా కనిపిస్తుంది. ఏ కథా కూడా ఊసుబోక వ్రాసినట్లు, కేవలం ఊహాలోకంలోంచి ఊడిపడినట్లు అనిపించదు. ఏదో సందేశం ఇచ్చితీరాలి అన్న దృక్పథం కంటే జీవితాన్ని జీవితంగా చూపిస్తూ మధ్యలో ఎదురయ్యే ఇబ్బందులకీ, సమస్యలకీ పరిష్కారం ఇదేనేమో ఆలోచించండి అని మనసు పొరల్ని స్పృశించి వదిలేస్తారు. ఆ కథల్లో చెడు ప్రవర్తనగల మనస్తత్త్వాలు కనిపిస్తాయి. కానీ చెడ్డమనుషులు కనిపించరు. రెండు మూడు దశాబ్దాల కిందటి కుటుంబ సంబంధ బాంధవ్యాలని గుర్తుచేసే కథలు కొన్నీ (ఒక ప్రేమలేఖ,

ప్రేమతో పెద్దత్త, వినిపించని రాగాలు... మొదలైనవి), మారని కాలం, వేగవంతమైన జీవన విధానాలు, నాలుగు వీధుల కూడలిలో నిలబడ్డ సందేహాస్పద యౌవనాలు... వీటిని ప్రతిబింబించే కథలు ఇంకొన్నీ (ఆసరా, సంధ్యారాగం... మొదలైనవి), వర్తమాన సామాజిక కోణాలకి నిలువుటద్దంలాంటి కథలు మరికొన్నీ (ప్రగతి ఫలాలు, ఇది కల కాదు, రేపటి ప్రశ్న... మొదలైనవి).

కొన్ని కథల ముగింపు చదివిన ప్రతిసారీ కళ్ళు చెమరుస్తాయి. పెద్ద, పెద్ద ఉపన్యాసాలు ఉండవు. సంక్లిష్టమైన కథా శిల్ప భేషజాలు కనిపించవు. ఒక్క వాక్యం చాలదూ అనిపిస్తారు. 'మేఘన' కథ ముగింపులో నాన్నమ్మగారింటి వద్ద ఆంక్షల మధ్య గడిపిన చిన్నారి "ఏమైందంటే... నాన్నమ్మ నన్ను తిట్టలేదు... కొట్టలేదు... ఎత్తుకోలేదు కూడా..." అంటుంది. "ఎత్తుకోలేదు కూడా..." అన్న రెండు పదాల్లో పసిపాప మనస్తత్వాన్ని పూర్తిగా దర్శింపచేశారు. 'వినిపించని రాగాలు' కథ చివరలో "రాత్రంతా వీచిన పెరటి గాలి నా మనసు నిండా ప్రాణ వాయువు నింపింది. ఉతికి ఆరేసిన వస్త్రంలా నా హృదయం ప్రక్షాళితమైంది. కారు ముందుకి కదులుతుంటే నా మనసు వాళ్ళ మధ్యే ఆగిపోయింది"అంటారు. ఇందులో కూడా చివరి వాక్యంతో పాఠకుల హృదయాల మీద ఎంతో బలమైన ముద్ర వేస్తారు. అలాగే 'ఒక ప్రేమలేఖ' ముగింపు కూడా. ఈ 'ఒక ప్రేమలేఖ' కథ చదివి ఎంతో ఇష్టపడి 'స్వప్న' పత్రిక నుంచి అనుమతి పొంది వెంటనే 'కౌముది'లో కూడా ప్రచురించడం జరిగింది. అలాగే ఏ కథలోనైనా పాత్రలతో, తన భాషలో కాక, ఆయా వ్యక్తిత్వాలకి తగినట్లు మాట్లాడించడంలో కూడా నాగలక్ష్మిగారు కథా రచయిత్రిగా మంచి నేర్పు ప్రదర్శించారు. ఈ సంపుటంలో మిగతా కథలకంటే భిన్నంగా నిలిచేవి శ్యామా గోపాళం (హాస్యకథ), మానవ ప్రయాణం (కవితాత్మక అధివాస్తవిక చిత్రణ). ఇవి కూడా నాగలక్ష్మిగారి కలానికున్న విభిన్నతకి దర్పణాలు.

ముందుకి నడవండి... కథా వీధిలోకి అడుగుపెట్టండి... కథలే మిమ్మల్ని నడిపిస్తాయి.

నాగలక్ష్మిగారి కలం నుంచీ ఇలాగే సజీవమైన కథలు నిరంతరం వెలువడాలని మనసారా ఆశిస్తూ...

నవంబర్ 2, 2010
డబ్లిన్, కాలిఫోర్నియా, యు.ఎస్.ఎ.

**కిరణ్ ప్రభ**
**కాంతికిరణ్**
*www.koumudi.net*



# నా మాట..

'ఆసరా' కథ చదివి అనంతమైన ప్రోత్సాహాన్నందించిన కథల మాష్టారు శ్రీ కాళీపట్నం రామారావుగారికి–

నా రచనలను ప్రచురించీ, అపుడపుడు బహుమతులందించీ ప్రోత్సహిస్తున్న రచన, సిలికానాంధ్ర, కౌముది, ఆంధ్రభూమి, స్వాతి, నవ్య, నది, భూమిక, స్వప్న, కథాజగత్ సంపాదక వర్గానికి, ప్రసారం చేస్తున్న ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం వారికి–

కథ చదవగానే ఎంతో ఆత్మీయంగా సూచనలను, ప్రశంసలను అందించే అబ్బూరి ఛాయాదేవిగారికి, డా॥ వాసా ప్రభావతిగారికి, శాంతసుందరి గణేశ్వరరావుగార్లకు, సి.బి.రావుగారికి, శారదా శ్రీనివాసన్‌గారికి –

భుజం తడుతూ నిలబడి చెప్పకుండా అంతర్ధానమైన భార్గవీరావు, ఆషా రామచంద్రరావుగార్లకు–

'సాహితీవైద్యం' ద్వారా ఎందరికో ప్రోత్సాహాన్ని స్ఫూర్తిని అందిస్తున్న 'వసుంధర' దంపతులకు–

అడిగిన వెంటనే అంగీకరించి అతి త్వరగా చక్కని విశ్లేషణ రాసి పంపిన విశిష్ట సాహితీవేత్త శ్రీ విహారిగారికి–

తెలుగులోని ఉత్తమ సాహిత్యాన్ని సురభిళ సహితంగా జాతీయభాషలోకి అనువదించే సాహితీ పిపాసి, ఆప్త వాక్యాన్నందించిన స్నేహితురాలు శాంతసుందరి గారికి–

కథ రాసినా, కవిత రాసినా కౌముదిలో ప్రచురించడమే కాక, ప్రత్యేకించి ఫోనుచేసి అభినందించే కళాభిమాని, తెలుగులోని మంచి సాహిత్యానికి అందమైన అంతర్జాతీయ వేదికని స్వచ్ఛందంగా సిద్ధం చేసిన ప్రతిభాశాలి కిరణ్‌ప్రభగారికి, వారి శ్రీమతి కాంతికిరణ్‌గారికి –

ప్రభుత్వ ప్రకటన విడుదచేసి ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖవారికి–

పుస్తకరూపశిల్పి శ్రీ మురళీధరగౌడుగారికి–

డి.టి.పి. చేసిన శ్రీ కె.బి.టి. కొండయ్య గారికి–

అందంగా అచ్చువేసిన శ్రీ కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ అధినేత శ్రీజగన్మోహన్‌రెడ్డి గారికి–

చివరగా...

కథా సంకలనాలను ప్రచురించడం ద్వారా, పోటీలు నిర్వహించి బహుమతులందించడం ద్వారా, సాహితీ గోష్ఠులను ఉత్సవాలను నిర్వహించడం ద్వారా, రచయితలను సన్మానించడం ద్వారా, పుస్తకావిష్కరణ సభల్లో వక్తలుగా, పరిచయకర్తలుగా, విశ్లేషకులుగా, న్యాయ నిర్ణేతలుగా తమ విలువైన సమయాన్ని/ ధనాన్ని వెచ్చించి సాహితీ సరస్వతిని సేవిస్తూ సమాజహితాన్ని కోరే సహృదయులకు అనేక **కృతజ్ఞతలు.**

అవ్యాజమైన ప్రేమతో నా వెన్నంటి నిలబడ్డ మిత్రులకు, ఆత్మీయబంధువులకు, నా భర్త డా॥శర్మగారికి, నా పంచప్రాణాలూ అయిన చిరంజీవులు జయంత్, వర్షిణిలకు **ప్రేమసుమాలు.**

**వారణాసి నాగలక్ష్మి**



# ఇదీ వరస...


| | | |
|---|---|---|
| 1. | ఆసరా | 15 |
| 2. | శ్యామా గోపాళం | 45 |
| 3. | అమృతాన్ని సాధించు! | 50 |
| 4. | సంధ్యారాగం | 66 |
| 5. | మేఘన | 76 |
| 6. | చిన్నబోదా చిన్ని ప్రాణం | 82 |
| 7. | రేపటి ప్రశ్న | 93 |
| 8. | ఒక ప్రేమలేఖ | 102 |
| 9. | సెంటిమెంట్ | 115 |
| 10. | ప్రేమతో పెద్దత్త | 123 |
| 11. | మానవ ప్రయాణం | 131 |
| 12. | గోడమీది బొమ్మ | 142 |
| 13. | ఇది కల కాదు | 153 |
| 14. | ప్రగతి ఫలాలు | 158 |
| 15. | వినిపించని రాగాలు | 169 |
| 16. | ఎదురొచ్చిన ఆమని | 176 |
| | అనుబంధం | 193 |



# ఆసరా

**రా**త్రి ఎనిమిది గంటలు కావస్తోంది. దేశంలోకెల్లా అతి ప్రముఖమైన ఫ్యాషన్ మ్యాగజైన్‌ని రూపొందించే సంస్థ కార్యాలయం. తదేక దీక్షతో కంప్యూటర్ ముందు కూర్చుని, స్క్రీన్‌మీదున్న అందమైన అమ్మాయి ఫోటోని 'ఫోటోషాప్' సాఫ్ట్‌వేర్ ఉపయోగించి మెరుగులు దిద్దుతోంది పాతికేళ్ళ అమ్మాయి. గోధుమ రంగు మంగళగిరి చీరలో ఆమె శరీరం నిరాడంబరంగా ఉన్నా కాంతులీనుతోంది. ఆ కళ్ళలో చేసేపని పట్ల శ్రద్ధ, చేస్తున్న పని పూర్తిచేయాలనే పట్టుదల, అనుకున్నది సాధించే దాకా రాజీపడని తత్వం కనిపిస్తున్నాయి. కంప్యూటర్ స్క్రీన్ మీదున్న మోడల్‌తో పోటీపడగల రూపురేఖలున్నా, ఆ విషయం పట్ల గమనింపు లేనట్లుగా పనిలో నిమగ్నమై ఉందామె.

మోడల్ 'రాగిణి' తాలూకు ఒరిజినల్ ఫోటో స్క్రీన్ ఒక మూల సెట్ చేసి ఉంది. పైన 'రాగిణి వన్' అని పేరు కనిపిస్తోంది. స్క్రీన్ మధ్యలో పెద్దగా ఉన్న బొమ్మలో ఆ ఫోటో పోలికలే ఉన్నా, ఎవరో గ్రేట్ మాస్టర్ వేసిన పెయింటింగులా, చూసేవాళ్ళని మంత్రించి నిలబెట్టేసేలా ఉంది! సాధారణమైన ఫోటోలని 'స్కాన్' చేసి, 'ఫోటోషాప్' సహాయంతో వాటిని అద్భుతమైన పెయింటింగ్స్‌లా మలచడంలో గొప్ప నైపుణ్యం ఉందామెకు. అందుకే పాతికేళ్ళకే మంచి జీతం, చక్కని ఉద్యోగం మాత్రమే కాకుండా, మల్టీమీడియా రంగంలో తనకో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది!

ఆ రోజు పొద్దుటినుంచి అదే ఫోటోతో ప్రయోగాలు చేస్తోందామె. రకరకాల 'ఫిల్టర్స్' వాడి, అనేకరకాల 'ఎఫెక్ట్స్' సృజిస్తూ, ఒక్కటే ఫోటోని 'వాన్‌గోగ్' వేసిన తైలవర్ణ చిత్రంలా, అంబాదాస్ వేశారేమో అనిపించే నీటిరంగు చిత్రంలా, రవి వర్మగారి సాంప్రదాయక చిత్రంలా, త్రీడీ రిలీఫ్ వర్క్‌లా, రేఖాచిత్రంలా, నఖ చిత్రంలా... ఎన్నో విధాల చిత్రాలు తయారు చేస్తూ, ఒక చిత్రం కిందనుంచి మరో చిత్రం పాక్షికంగా కనిపించేలా పొరలుగా అమరుస్తూ ఏదో అద్భుతాన్ని సృష్టించాలని తదేక శ్రద్ధతో ప్రయత్నిస్తోంది. ఆ చిత్రాలన్నిటికీ వరుసగా రాగిణి టూ, రాగిణి త్రీ... అలా పేర్లు పెట్టి, ప్రస్తుతం రాగిణి సెవన్, రాగిణి టెన్‌ల మధ్య ఏది బావుందో మార్చి మార్చి చూసుకుంటుంటే సెల్‌ఫోన్ మోగింది.

'ఏ దివిలో విరిసిన పారిజాతమో' రింగు టోన్‌గా వినిపిస్తోంది. ఒక్కక్షణం అయోమయంగా చూసి, తన ఫోనే అని గుర్తుపట్టి, విసుక్కుంటూ ఆన్ చేసి చెవికానించుకుంది.

"హాయ్ పారిజాతం!" మంద్రస్థాయి స్వరంలో చిరునవ్వు వినిపించింది.

స్క్రీన్ మీంచి దృష్టి తిప్పకుండా అన్యమనస్కంగా...

"ఊఁ.. ఏమిటి నువ్వు? నా సెల్ తో ఎందుకు మెడిల్ చేస్తావు? రోజుకో రింగ్‌టోన్ పెడితే ఎంత తికమకగా ఉంటుంది?" కొంచెం కోపంగా, కొంచెం గారంగా ఉన్న ఆ గొంతు వింటూ ఇష్టంగా నవ్వాడు ప్రమోద్.

"ఏ రోజుకారోజు నిన్ను తలుచుకోగానే ఏ పాట గుర్తొస్తే, ఆ పాట రింగ్‌టోన్‌గా సెట్ చేస్తాను. అయినా తికమక ఎందుకు? ఈ ఫోన్ నీకిచ్చింది కేవలం నా కాల్స్ అందుకోడానికే. వేరే వాళ్ళు ఎవరైనా నీ ఆఫీస్ ఫోన్‌కి చెయ్యాల్సిందే."

"సర్లే... ఏమిటో చెప్పు" 'రాగిణి టెన్' నే చివరగా క్లిక్ చేసి, ఎన్నిక చేసుకుంటూ అంది.

"ఎనిమిదైంది తెల్సా? ఇంకా ఆఫీసులోనే ఉన్నావు?"

"ఊ... ఇంకా అవలేదు... అదే.. అయిపోవచ్చింది." తడబడుతూ అంది.

"ఎవరి ఫోటో? పొద్దుటి 'రాగిణి' ఎలా వచ్చింది?"

"అదే చేస్తున్నా"



"అఁ!... ఇంకానా? ఇంతసేపా? గంటకు రెండు చేసేదానివి, ఈ ఒక్కటే రోజంతా, పైగా ఓవర్ టైం చేస్తూ.. ఏమిటి విశేషం?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏమో! ఏదీ నచ్చలేదు. అయినా కాసేపట్లో కలుసుకోబోతూ ఫోన్‌లో ఈ చర్చెందుకు? వృధా ఖర్చు పెట్టేద్దూ..." అంది. కంప్యూటర్‌కి కలిపి ఉన్న సూపర్ – పెన్‌తో పాడ్‌మీద అలవోకగా కొన్ని గీతలు గీస్తూ.

"ఇంక ఆపేయ్ పారిజాతం! నా పనైపోయింది. మీ ఆఫీస్‌కి వచ్చేస్తున్నా కలిసిపోదాం"

"ఇంత దూరం ఎందుకు ప్రమోద్? ఆఫీస్ వాన్‌లో వచ్చేస్తా..."

"నో క్వశ్చన్స్... రాగిణిని కాపాడేసి (సేవ్ చేసి), డబ్బా మూసేసి (కంప్యూటర్ షట్ డౌన్ చేసి) రెడీగా ఉండు. మీ గేటు దగ్గర ఉన్నా" అంటూ సెల్ ఆఫ్ చేసాడు ప్రమోద్. మోనాలిసా నవ్వుతో మళ్ళీ పనిలో పడిందామె. పాడ్‌మీద సూపర్ పెన్‌తో గీసిన గీతలు స్క్రీన్‌కు తరలి వెళ్ళాయి. రాగిణి టెన్‌కి అనుసంధానమయ్యాయి. పొరలుగా అమర్చిన ఆ కళాకృతిలో లేయర్ వన్, టూ అంటూ అనేక లేయర్స్‌ని క్లిక్ చేస్తూ మధ్యలో ఒక లేయర్ని 'డెలీట్' చేసి, చివరికి తనకు నచ్చిన విధంగా చిత్రాన్ని స్థిరపరచింది.

చివరగా కలిపిన గీతలతో రాగిణి బొమ్మ రెండు నల్లని ముళ్ళ వెనుక అందమైన గులాబిలా కనిపించింది.

'సో స్వీట్!' పైకే అంటూ మెత్తగా ఓ ఫ్లయింగ్ కిస్ విసిరింది స్క్రీన్‌కి. మళ్ళీ మరో ఫిల్టర్ ఎఫెక్ట్ కోసం 'మౌస్' కదుపుతుంటే

"హేయ్! ఇంకా అవలేదా?" అడుగుతూ లోపలికొచ్చాడు ప్రమోద్.

సమాధానంగా 'ఊ' అంది తలతిప్పకుండా.

"ఇంక ఆపవోయ్! రేపు చెయ్యొచ్చు" వెనకనుంచి ఆమె మీదుగా వంగి మౌస్ మీదున్న ఆమె చేతిమీద తన చెయ్యి పెట్టి 'సేవ్' నొక్కబోయాడు స్వతంత్రంగా.

"ప్రమోద్! ప్లీజ్ డోంట్! ఆఫీస్‌లో ఇలాంటి చనువు చూపించొద్దు" సీరియస్‌గా అంది.

భుజాలెగరేసి, "ఫైన్" అంటూ పక్క సీటు తాలూకు ఖాళీ కంప్యూటర్ ఛెయిర్ లాక్కుని కూర్చున్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=441**